క్లుప్తంగా

ఆయిల్‌పాం సాగుతో ఆర్థికాభివృద్ధి


ఆయిల్‌పాం సాగుపై వివరిస్తున్న ఏవో

రాయికల్: ఆయిల్‌పాం సాగుతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఏవో ముక్తేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని కిష్టంపేటలో ఆయిల్‌పాం సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చే సబ్సిడీపై వివరించారు. కార్యక్రమంలో లోహ్యా కమిటి సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్, ఏఈవో సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ధర్మపురి: ధర్మపురి పుణ్యక్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టలేదని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని బీజేపీ నాయకులు గాజు భాస్కర్ డిమాండ్ చేశారు.మంగళవారం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులు తవ్వి వదిలేశారని, దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బండారు లక్ష్మణ్, లవన్‌కుమార్, వైకుంఠం, వెలుగందుల ప్రణీత్, సంగి రాజేశ్ తదితరులున్నారు.

కన్నవారిని విస్మరిస్తే చర్యలే

జగిత్యాల: కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టర్లు అంటించాలని, కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కార్యదర్శి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బాపురెడ్డి

కథలాపూర్: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయడంపై చర్చించారు. జగిత్యాల జిల్లా నుంచి ఎంత మందిని సభకు తరలించడం, వాహనాలు సమకూర్చడంపై చర్చించినట్లు బాపురెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి


విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న ఎంఈవో

బుగ్గారం: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంఆర్‌సీలో మంగళవారం మండలస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో విజేతలకు ఎంఈవో జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం మోహన్‌రెడ్డి, సీఆర్‌పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్‌లు ప్రారంభం

మేడిపల్లి: భీమారం మండలంలోని రాగోజీపేటలో డిజిటల్ క్లాస్‌లను భీమారం ఎంఈవో మధుసూదన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఈశ్వర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు


మాట్లాడుతున్న డీఈ వెంకటేశ్వర్లు

జగిత్యాలజోన్: బీఎస్‌ఎన్‌ఎల్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు బీఎస్‌ఎన్‌ఎల్ డివిజనల్ ఇంజినీర్ సీహెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. జగిత్యాల టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో మంగళవారం వినియోగదారుల సేవా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలకు సత్వరం పరిష్కారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులు శ్రీహరి, రఘువరన్, రవీందర్, మీనయ్య, లత, కనక, పాషాలు పాల్గొన్నారు.

20 వేల జనాభా.. ఒక్కటే జిమ్

- బల్దియా శివారులో ఓపెన్ జిమ్ ఏర్పాటు
- మరిన్ని చోట్ల ఏర్పాటు చేయాలని కోరుతున్న వాకర్స్, మహిళలు


రాయికల్ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్


జిమ్ పక్కనే పారుతున్న మురికినీరు

రాయికల్: ప్రజల ఆరోగ్యం కోసం రాయికల్ పట్టణ శివారులో గత పాలకవర్గం ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసింది. కానీ అది కొంత మందికే పరిమితమవుతోంది. రాయికల్ బల్దియాలో 12 వార్డులు ఉండగా, 20 వేల జనాభా ఉంది. బల్దియాలో కేవలం ఒకే ఒక్క ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసింది. ఉన్న ఒక్క ఓపెన్ జిమ్ వద్దకే పట్టణ ప్రజలు రావడంతో అది సరిపోక వ్యాయామం చేయలేకపోతున్నామని మహిళలు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకే ఒక్క జిమ్‌తో ఇబ్బందులు..

రాయికల్ పట్టణానికి 2 కి.మీ దూరంలో ఉన్న పోలీస్ స్టేషన్ సమీపంలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయడంతో కేవలం కొంత మందికే పరిమితమవుతోంది. ఓపెన్ జిమ్ పక్కనే పాల కేంద్రానికి సంబంధించిన మురికినీరంతా పక్కనే కాలువ నుంచి వెళ్తుండడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు బల్దియాలో ఓపెన్ జిమ్ లేకపోవడంతో వ్యాయామం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని గాంధీచౌక్, భీమన్న ఏరియా, ప్రభుత్వ ఆస్పత్రి ఏరియా, భీమన్నవాడ, వీరాపూర్ రోడ్, ఇటిక్యాల క్రాసింగ్ రోడ్, ప్రభుత్వ పాఠశాల ఏరియా వంటి ముఖ్య కాలనీలు ఉన్నాయి. ఈ కాలనీల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తే పట్టణ ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. గతంలో ఏర్పాటు చేసిన సింగరేణి నిధులతో ఏర్పాటు చేయగా, బల్దియాలో మాత్రం టీయూఎఫ్‌ఐడీసీ నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఒక్కటి కూడా నిర్మించకపోవడంతో వాకర్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పందించి పట్టణంలో మరిన్ని ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని వాకర్స్, యువతీ, యువకులు కోరుతున్నారు.

మరిన్ని ఏర్పాటు చేయాలి



రాయికల్ పట్టణ శివారులో కాకుండా పట్టణంలోని పలు ప్రాంతాల్లో బల్దియా ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే యువతీ, యువకులకు, వాకర్స్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఉన్న ఓపెన్ జిమ్ కొంత మందికే పరిమితమవుతోంది. మరికొన్ని ప్రాంతాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలి.

– వాసం ప్రసాద్, ఆర్పీ క్లబ్ అధ్యక్షుడు

ప్రణాళికలు రూపొందిస్తున్నాం



బల్దియా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని 1–2 రోజుల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషిస్తున్నాం. చెరువు కట్ట ఏరియా, ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాల్లో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం.నిధులు మంజూరు కాగానే కొత్తవి ఏర్పాటు చేస్తాం.

– మనోహర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్, రాయికల్



ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

కథలాపూర్: మండలంలోని పోసానిపేటలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అర్జున్, హెచ్‌ఎం గుండేటి రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన

సారంగాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయలతో ఉత్తమ బోధన అందుతుందని డీఈవో రాము అన్నారు. మంగళవారం రాత్రి బీర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో "నాగభూషణం, హెచ్‌ఎం నర్సింహ్మమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

జగిత్యాలటౌన్: క్రీడలతో స్నేహభావం, శారీరక ధారుడ్యం పెంపొందుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయ మైదానంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వారితో కలిసి క్రికెట్ ఆడారు. అనంతరం ఇరువురు నేతలు మాట్లాడుతూ గంగపుత్రులతో తమకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. గంగపుత్ర సంఘం నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి, అరవింద్, పవన్, రాజ్‌కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది లేకుండా చూడాలి


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్

మల్లాపూర్: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండాచూడాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడుపుల పుష్పలత, తహసీల్దార్ వీర్‌సింగ్, ఐకేపీ ఏపీఎం దేవరాజ్ అన్నారు. మండలంలోని మొగిలిపేట, ముత్యంపేట, చిట్టాపూర్, సిరిపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొనుగోలు కేంద్రాలను నిర్వాహకులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, ఐకేపీ సీసీలు లక్ష్మీరాజం, రమేశ్, రాజు, స్రవంతి, నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కండ్లపల్లి, రంగసాగర్, కందెనకుంట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో అయ్యోరి తిరుపతి, ఏఈవో వినోద్, సంఘ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌కుమార్‌ను డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించాలి

మెట్‌పల్లి: ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌నే తిరిగి డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు రైసుద్దీన్, సీనియర్ నాయకుడు ఖాజా అజీమ్‌లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుడిగా అందుబాటులో ఉంటూ జిల్లాలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే కాకుండా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి లక్ష్మణ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయనను తిరిగి డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగిస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ మంచి ఫలితాలను సాధించడానికి అవకాశముంటుందని వారు పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

మల్లాపూర్: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్ అన్నారు. మండలంలోని ముత్యంపేటలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు రజతోత్సవ సభ కరపత్రాలను అందించి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేశ్, నాయకులు రంజిత్, నాగరాజు, లింగారెడ్డి, రాజం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లి, బొమ్మెన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగాన్ని కాపాడుకుందామంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు ఎండీ అజీమ్, గంగాధర్, అల్లకొండ విజయ్, లింగంగౌడ్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

జగిత్యాల: రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి గీతిక, 25 మంది పట్టణ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్త వహించాలి

బుగ్గారం: ప్రస్తుతం వేసవి దృష్ట్యా చిన్నారులు సరదాగా గడపడానికి చెరువులు,వాగులు,వ్యవసాయ బావులలో ఈతకు వెళ్తుంటారని, మరికొంత మంది ఈత నేర్చుకోవడానికి వెళ్తారని, తల్లిదండ్రులు వారిని గమనించాలని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై మాడ శ్రీధర్‌రెడ్డి సూచించారు. పలువురు పిల్లలు ప్రమాదకరంగా రీల్స్ చేస్తున్నారని, ఇటువంటి సంఘటనలు ఈమధ్యకాలంలో బాగా పెరిగిపోతున్నాయని, తల్లిదండ్రులే పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల: ఈనెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఎస్‌ఎఫ్‌ఐ అని చెప్పారు. కార్యక్రమంలో కన్వీనర్ వినోద్, చందు, వినోద్, శ్యాముల్, రిశ్వాంత్, రాజు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

కోరుట్ల రూరల్: మండలంలోని గుమ్లాపూర్‌లో మంగళవారం 208 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.పశువైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ బి. నగేష్ పశువైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సంతోష్ కుమార్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో దుకాణాల ఎదుట బోర్డులు ఏర్పాటు

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుకాణాల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారని భక్తులు ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో ప్రతి దుకాణం ఎదుట వస్తువుల ధరలతో కూడిన బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం కేటాయించామని ఈవో తెలిపారు. మే 20 నుంచి 23 వరకు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తుల వాహనాలు వై జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో ఈ నెల 23 నుండి పార్కింగ్ చేసుకోవాలని, ఆలయ పరిసరాల్లోకి వాహనాలు వెళ్లేందుకు అనుమతి లేదని, ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఆలయం వద్దకు వాహనాలను అనుమతి ఇస్తామని, భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

సేవతోనే ఉద్యోగులకు గుర్తింపు

జగిత్యాల: సేవతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో గెజిటెడ్ హెచ్‌ఎం రాజయ్య పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం సైతం ప్రశాంతమైన జీవితం గడుపుతూ విద్యార్థులకు, సహచరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో డీఈవో రాము, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

సారంగాపూర్: మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 51 మంది లబ్ధిదారులకు రూ. 15.56 లక్షలు సీఎం సహాయనిధికి చెక్కులను అందించారు. 17 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి పథకం కింద రూ. 17 లక్షలు పంపిణీ చేశారు. తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో గంగాధర్ పాల్గొన్నారు.



కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో రూ. 2 లక్షలు వెచ్చించి మోడల్ హౌజ్ నిర్మించి ఐదేళ్లు గడిచినా నిరూపయోగంగానే ఉంది. నిర్మాణం పూర్తయినప్పటికీ తలుపులు బిగించి పేయింటింగ్ వేయిస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి మోడల్ హౌజ్‌ను పూర్తి చేయించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:శంకర్
ఎంపీడీవో-కథలాపూర్ : 9281481652

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కట్లకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ గది ప్రారంభించారు. దమ్మన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, ఉపాధ్యక్షులు రాజరెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు విప్ హామీ

కథలాపూర్: మండలంలోని సిరికొండలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన ముగ్గురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డీ హఫీజ్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు కుటుంబాలకు నెలకు సరిపడేలా నిత్యావసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మ్యాదరవేని రాజు, దూలూరి శ్రీధర్, ముంజ జలందర్, శంకర్, ఎండీ రేహన్, రాజు, ప్రణయ్ పాల్గొన్నారు.

ఆలయాలు సంస్కృతి నిలయాలు

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రాఘవపేట గ్రామస్తులు

మల్లాపూర్: ఆలయాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని రాఘవపేటలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర, రేగుంటలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని సంరక్షిస్తూ, చరిత్రను తెలుసుకుంటూ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతను చాటే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారుఆ. కార్యక్రమంలో జాగృతి యువత జిల్లా అధ్యక్షుడు గనవేణి మల్లేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, రైతుబంధు కమిటీ మాజీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బడిబాట ర్యాలీలు

బుగ్గారం: మండలంలోని పలు పాఠశాలలు ముందస్తుగానే బడిబాట ప్రారంభించాయి. పాఠశాలలకు సంబంధించిన సమాచారంతో కరపత్రాలు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే సెలవులకు ముందే ఆయా గ్రామాల్లో ప్రచారం చేశారు. మంగళవారం మండలంలోని చిన్నాపూర్, సందయ్యపల్లె ,శెకెల్ల ప్రభుత్వ పాఠశాలలో బడిబాటకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి గ్రామాల్లో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రొట్టె శ్రీనివాస్, షబానాబేగం, త్రితేజ,మాదూరి శ్రీనివాస్, లచ్చన్న, రవిప్రసాద్, శేఖర్,అతియా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కరపత్రాల ఆవిష్కరణ

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పడాల మానస, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిట్ల నరేష్, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్లు వేముల నరేష్, రొడ్డ రాజు, నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ అంశాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలి

జగిత్యాల: వక్ఫ్‌బోర్డు సవరణ చేసిన విషయాన్ని రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి జగిత్యాల జిల్లా కన్వీనర్ నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీలను నియమించినట్లు పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి పడాల తిరుపతి, పట్టణ ఇన్‌చార్జిగా రాంచంద్రం, కో–ఇన్‌చార్జీలుగా మమత, మధురిమ, జగిత్యాల రూరల్‌కు అశోక్, బీర్‌పూర్‌కు వెంకటేశ్, రాయికల్‌కు రమేశ్, సారంగాపూర్‌కు రమేశ్, రాయికల్ పట్టణానికి ముత్యంరెడ్డి, జగిత్యాల అర్బన్‌కు అజయ్, కో–ఇన్‌చార్జిగా రమేశ్‌రెడ్డి, సంతోష్‌కుమార్‌లను ఇన్‌చార్జీలుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్‌బీ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ఇంట్లో సామగ్రితో పాటు, ఫ్రిజ్ పూర్తిగా దగ్ధమైంది. ఫ్రిజ్ వద్ద షార్ట్ సర్క్యూట్‌తో మంటలు లేచి ఇంట్లో సామగ్రికి అంటుకున్నాయి. దీంతో అక్కడే ఉన్న వారు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సకాలంలో చేరుకుని మంటలు ఆర్పేశారు. దీంతో ఇంట్లో మంటలు చెలరేగడంతో సుమారు రూ.1.50 లక్షల విలువ గల సామగ్రి, వస్తువులు దగ్ధమయ్యాయి.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

జగిత్యాలరూరల్/కోరుట్ల/రాయికల్/పెగడపల్లి/కథలాపూర్/ మల్యాల: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి నరేశ్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో పోషక పక్షం ముగింపు సందర్భంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.కోరుట్ల పట్టణంలోని 24 వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో, రాయికల్ మండలం అల్లీపూర్‌లో, మల్యాల మండలం ఒబులాపూర్‌లో, కథలాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో, పెగడపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.